# Namaste Telangana

## టెర్రిటోరియల్ ఆర్మీలో ఎంపికకు 1న పరీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత సైనికదళంలో వివిధ క్యాటగిరీ సైనికులకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ ఆర్మీ విభాగం అధికారులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరిలో గల 125 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ సోల్జర్స్ (జీడీ), సోల్జర్స్ (హౌస్ కీపర్), సోల్జర్స్ (చెఫ్) ఖాళీలు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఈ పోస్టులకు విద్యార్హతలు పదో తరగతిలో 45శాతం మార్కులు వచ్చి ఉండాలని, ట్రేడ్స్‌మాన్‌కు పదోతరగతి సాధారణ ఉత్తీర్ణత సరిపోతుందని పేర్కొన్నారు. 18 నుంచి 42 వయసు, 160 సెంటీమీటర్ల ఎత్తు, 77-82 ఎత్తు, కనీస బరువు 50 కేజీలు ఉండాలని నిర్దేశించారు. ఏపీ, తెలంగాణతోపాటు కర్ణాటక, రాజస్థాన్, కేరళ, తమిళనాడుకు చెందినవారు సైతం ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. తిరుమలగిరిలోని గఫ్ రోడ్డులో గల ఏవోసీ కేంద్రంలో అక్టోబర్ ఒకటో తేదీ ఉదయం 4.30 గంటలకు అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు.